

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా


Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 303 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 30, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# దేశంలో ఓటు చోరీ..

# రాష్ట్రంలో జాబ్ చోరీ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ప్రభుత్వాలు ఏవైనా నిరుద్యోగులను మోసం చేయడం పనిగా పెట్టుకున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.గ్రూప్1 ఉద్యోగాల్లో జరిగిన అక్రమాల పట్ల ప్రభుత్వాలు ప్రతిపక్షాలు కేంద్ర నాయకులు రాష్ట్ర పరిధిలోని వివిధ పార్టీల నాయకులు అందరూ ఏకమై నిరుద్యోగులను తీవ్ర స్థాయిలో మోసగిస్తున్నారు.అక్రమాలపై వినతి పత్రాలిస్తూ పోరాటాలు చేసిన ప్రతిపక్షాల నాయకులు ఒక్కసారిగా ఆగిపోయారన్నారు.ఒకవైపు దేశవ్యాప్తంగా ఓట్ చోరీ పోరాటాలు కొనసాగుతుండగా పలు రాష్ట్రాల్లో జాబ్ చోరీలు యదేచ్ఛగా సాగుతున్నాయన్నారు.ప్రభుత్వ అధికారుల ఇష్టారాజ్య నిర్ణయాలకు నిరుద్యోగులు బలైపోక తప్పడం లేదన్నారు.ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు నిర్ధారించిన నిర్ణయాలను మాత్రమే బేషరతుగా అమలు పరచడం కోసం ఆత్మగౌరవాన్ని పక్కనపెట్టి అరకొర ఉద్యోగాలను అమ్ముకుంటున్నారన్నారు.ఉద్యోగాలను అమ్ముకోవడం

- మిగతా 2లో..

నిరుద్యోగుల ఉద్యోగాలను అమ్మకాలకు పెడుతున్న అధికారులు.

ప్రభుత్వాల తీరుతో ఆత్మవిశ్వాసం కోల్పోతున్న నిరుద్యోగ యువత

అరకొర ఉద్యోగాలను అమ్ముకుంటున్నారు

ప్రతిభ కన్న పైసల సంపాదకే ప్రాధాన్యతనిస్తున్నారు

నిరుద్యోగుల జీవితాలకు విలువనివ్వని ప్రభుత్వాలు

నిరుద్యోగుల వ్యతిరేక ప్రభుత్వాలపై చెలరేగిపోతున్న పోరాటాలు.

మతిభ్రమించిన అధికారులు మాయమాటలు చెప్తూ మోసం చేస్తున్నారు

తెలంగాణలో నిరుద్యోగుల కష్టాలు పెరిగిపోతున్నాయి

గ్రూప్ వన్ అక్రమాలలో కేయూ సైబర్ హస్తమున్నట్లు పలు అనుమానాలు : డాక్టర్ బరిగెల శివ





## ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



6



## గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తికి అద్దం పట్టిన మేళా

మహిళా శక్తి బజార్‌ను సందర్శించిన గవర్నర్ రాజ్‌భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

7

మహాశయ మీ సేవలు మరువలేము

ఉన్నతమైన అధికారాన్ని విజయకేతనంతో ముగిస్తున్నారు

ఎక్కడ విధులు నిర్వహించిన ప్రజాప్రయోజనార్థం పనిచేశారు

సామాన్య ప్రజలకు మేలు చేయడం కోసం ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొన్నారు

రాష్ట్ర డిజిపి స్థాయిలో రాష్ట్రానికి మేలు చేశారు

తన నిజాయితీ తన నిబద్ధత అధికార యంత్రంలకు ఆదర్శం

ఉన్నత స్థాయి అధికారాలు ముఖ్యంకాదు అందులో అనుకున్న స్థాయి గుర్తింపు సాధించడం ముఖ్యం

ప్రజా సేవకు చెరగని ముద్ర వేసుకున్న డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ : డాక్టర్ బరిగెల శివ

# జితేంద్ర నాథుని జయకేతనం



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఉన్నత స్థాయి అధికారాలను అధిరోహించడం వాటిని కొనసాగించడం పెద్దగోప్పేమి కాకపోవచ్చుకాని వాటికి అనుకున్న స్థాయిలో న్యాయం చేస్తూ అంతకుమించి గుర్తింపు పొందడంలో ఉన్న గొప్పతనం మరెందులో ఉండదని అలాంటి ఉన్నతమైన అధికారాన్ని చేసి నిరూపించిన మహానుభావులలో తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ సీనియర్ ఐపీఎస్ అధికారి ప్రధానులని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తన అనుభూతిని వ్యక్తపరిచారు. డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ బాసుగా నియమితులైనది మొదలుకొని నేటి వరకు పోలీస్ శాఖలో ఎన్నో విప్లమాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ప్రశంసించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పలు పెను ప్రమాదాల దృష్ట్యా ఎప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తూ అధికారులను, పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన తీరు అద్భుతమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు పోలీస్ స్టేషన్లకు వెళ్లడానికి నిరుత్సాహాన్ని ప్రదర్శిస్తున్న సందర్భాలలో

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా


# దేశంలో ఓటు చోరీ... రాష్ట్రంలో జాబ్ చోరీ..

మొదటి పేజీ తరువాయి

అంటే నిజాయితీని దాచిపెడుతూ అక్రమ మార్గంలో తప్పులను ఒప్పులుగా చిత్రీకరించడం లాంటిదని జాబ్ జోరీలక పాల్పడుతుండడం కూడా ఇంచుమించు అలాంటిదెనన్నారు.దేశ ప్రజలకు ఓట్ చోరీపై దిశా నిర్దేశం చేస్తూ దేశ ప్రజలను అప్రమత్తం చేస్తున్న జాతీయస్థాయి ప్రముఖ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలలో జరుగుతున్న అక్రమాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.నిరుద్యోగుల ఆత్మగౌరవ విలువలకు విరుద్ధంగా పనిచేస్తున్న అధికారులను తెలంగాణ ప్రజలు తెలంగాణ ఉద్యోగులు తెలంగాణ ప్రజా సంఘాలు తెలంగాణ నిరుద్యోగులు ఎప్పటికీ మర్చిపోరని గతంలో జరిగిన కేసులన్నీ ప్రస్తుత ప్రభుత్వాలు ఎలా విచారిస్తున్నాయో రానున్న కాలంలో ప్రస్తుత ప్రభుత్వ ఆగడాలను రాబోయే ప్రభుత్వాలు కచ్చితంగా విచారించి తీరుతాయన్నారు.ప్రభుత్వాల ఏర్పాటు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక చేయబడ్డాయని ప్రజలను నమ్మించడంలో పాలకులు ప్రభుత్వ అధికారులు ఏకతాటిపైకోస్తు సందేశాలు ఇస్తున్నారని తీవ్రమైన విమర్శలు గుప్పించారు.నిరుద్యోగులకు మేలు చేయలేని ప్రభుత్వాలు కీడును తలపెట్టడంలో మాత్రం ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగాలు ఏకమై పట్టు సాధిస్తున్నాయన్నారు.ఒకవైపు మేధావులు తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగాలలో అక్రమాలు అవినీతిలు జరిగాయని పూర్తిస్థాయిలో విమర్శిస్తుంటే ప్రభుత్వం మాత్రం అలాంటి వాటికి అవకాశం లేదని నిజాయితీగానే ఉద్యోగాలు కల్పిస్తున్నామంటూ ప్రభుత్వ అధికారులను వెనకేసుకొస్తున్నారని ఆందోళన చెందుతున్నారన్నారు. మరోవైపు అవినీతిని అంతం చేస్తున్నామని అవినీతి నిరోధక శాఖ అధికారులచే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా గాలింపులు చేస్తూ నేరుగా డబ్బులు తీసుకుంటున్న అధికారులను శిక్షిస్తున్న తెలంగాణ ప్రభుత్వం పెద్దపెద్ద ఉద్యోగాల రూపకల్పనలో అంతర్గతంగా లావాదేవీలకు పాల్పడుతున్న అధికారుల వివరాలపై,అలాగే ఆదాయానికి మించిన ఆస్తిదారులపై ఎందుకు చర్యలు చేపట్టడం లేదంటూ నిరుద్యోగులు పెద్ద ఎత్తున విమర్శిస్తున్నారన్నారు.అవినీతి అక్రమాలలో కూడా సామాజిక వర్గాలను చూస్తూ దాడులు నిర్వహిస్తున్నారన్నారు.నిరుద్యోగుల కష్టాలను తీరుస్తామని ప్రమాణం చేసి గద్దెనెక్కిన ప్రభుత్వాలు నిరుద్యోగులను విస్మరిస్తూ ఉన్న ఉద్యోగాలను అమ్మకానికి పెట్టుకుంటున్నారన్నారు.2018 నాటికే 2 లక్షలకు పైన ఉద్యోగాలు ప్రభుత్వ శాఖలలో ఖాళీలు ఏర్పడగా వాటన్నిటిని భర్తీ చేస్తామని ప్రమాణం చేసిన ప్రభుత్వాలు ఏడు సంవత్సరాలలో కల్పించిన ఉద్యోగాలు లెక్కగడితే ప్రభుత్వాల బండారం బయటపడుతుందన్నారు.దానికి తోడు రాష్ట్రపరిధిలోని ఉద్యోగుల ఉద్యోగ వయోపరిమితి 61 సంవత్సరాలకు పెంచి నిరుద్యోగుల జీవితాలను పూర్తిగా నాశనం చేశారన్నారు.ప్రభుత్వాలు మారిన సందర్భాల్లో ప్రభుత్వాల పనితీరు సామాన్య ప్రజలకు నిరుద్యోగులకు ఆసరాగా నిలవాలి గాని నమ్ముకొని తెచ్చుకున్న ప్రభుత్వం మరలా అదే ధోరణిని ప్రదర్శిస్తుండడం సామాన్య ప్రజలు నిరుద్యోగులు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారన్నారు.రాజకీయపరంగా మాత్రమే పోటీలు పడుతున్న ప్రభుత్వాలు ప్రతిపక్షాలు పైస సంపాదనలో మాత్రం ఆకాశమంత ఎత్తు ఎదిగారన్నారు.ఏం చేసినా 2009 నుండి 2025 వరకు 16 సంవత్సరాలుగా విద్యార్థి ఉద్యమకారులు నిరుద్యోగులు మాత్రమే ప్రభుత్వాల ఆగడాలను ప్రశ్నిస్తూ అలుపెరుగని పోరాటాలను చేస్తున్నారన్నారన్నారు. ఆకాస్త పోరాటాలు చేస్తుండడం వలన ప్రభుత్వాలు క్షేత్రస్థాయి అక్రమాలను అమలుపరచుటలో కాస్తంత వెనుకడుగు వేస్తున్నారని లేదంటే ప్రభుత్వాల అక్రమాలు పరాకాష్టకు చేరిపోయేవన్నారు.ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పోరాటాలకు రాష్ట్రంలో జరుగుతున్న పోరాటాలకు ఎక్కడ లేనంత వ్యత్యాసం ఉందన్నారు.ఒకవైపు ఓటు చోరీ కోరుతూ దేశాన్ని రక్షిస్తామంటూ పోరాటం జరుగుతుండగా మరోవైపు రాష్ట్రాల పరిధిలో జాబ్ చోరీ పోరాటాలను అణిచివేస్తూ ప్రభుత్వాలు చిత్తశుద్ధిని మర్చిపోతున్నాయన్నారు.మార్కుల వ్యత్యాసం ర్యాంకుల వ్యత్యాసం కులాల వ్యత్యాసం రిజర్వేషన్ల వ్యత్యాసం గ్రూప్ 1 ఉద్యోగ నియామకాలను తీవ్ర అక్రమంలోనికి నెట్టివేశాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ తరపున పరిపాలన మంత్రి తోపాటు అధికారులపై నిరుద్యోగులు తీవ్ర వ్యతిరేకతను గుప్పిస్తున్నారని దానివల్ల ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా పనిచేస్తుందని తెలంగాణ ప్రజలు తెలంగాణ మేధావులు తెలంగాణ నిరుద్యోగులు నిర్ధారణకు వస్తున్నారన్నారు.ఏరుకోరి తెచ్చుకున్న ప్రభుత్వాలు ఎంత చక్కగా మోసం చేస్తున్నాయో రాజకీయ నాయకులు పలుమార్లు మాటలు మారుస్తూ మాట్లాడడం లాంటివి బయట పెడుతున్నయన్నారు. నిరుద్యోగులను ఉద్ధరించింది ఏమీ లేదు గాని పైగా అణిచివేతను మాత్రం అన్ని విధాల అమలుపరుస్తున్నారని దానివల్ల రానున్న కాలంలో ప్రభుత్వం ఎంత తీవ్రంగా నష్టపోగలదో గమనించలేకపోతుందన్నారు.ప్రభుత్వాల తప్పుదాలను అధికారుల అక్రమ మోసాలను ప్రశ్నిస్తే చాలు తీవ్రవాదుల్లా చిత్రీకరించే కుట్రలు పన్నుతున్న ప్రభుత్వాలు ప్రజాస్వామ్యానికి తీవ్ర మోసం చేస్తున్నారన్నారన్నారు.గ్రూప్1 నియామకాలలో సర్వం తప్పులను చక్కదిద్దే క్రమంలో సంపూర్ణ తప్పులకు పాల్పడుతున్నారని దానివల్ల అధికార యంత్రాంగం ప్రభుత్వ యంత్రాంగం తప్పుల మీద తప్పులు చేసుకుంటూ సమాజానికి ఈ రకమైన జవాబుదారీతనాన్ని ప్రదర్శిస్తుందన్నారోతెలంగాణ వాదులు గమనిస్తున్నారన్నారు.తెలంగాణలో నిరుద్యోగుల సమస్యలు పెరిగిపోవడం ప్రభుత్వానికి పట్టింపు లేకుండా పోతుందన్నారు.ఉద్యోగాలను అమ్ముకుంటేనే జాబ్ చోరీలకు పాల్పడినట్లు కాదని అక్రమ మార్గంలో తప్పులను ఒప్పులుగా చిత్రీకరిస్తుండడం కూడా జాబ్ చోరీలకు పాల్పడినట్లేనన్నారు.గ్రూప్ 1 ఉద్యోగాలలో జరిగిన అక్రమాలలో కాకతీయ విశ్వవిద్యాలయం చెందిన సైబర్ మోసాల అవగాహనదారుని హస్తం ఉన్నట్లుగా పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. నిరుద్యోగ మేధావుల పోరాటాలలో నిలువెత్తు నిజాయితీ ఉందన్నారు.అదేవిధంగా నిరుద్యోగ మేధావుల ఆకలి చావులతో ప్రభుత్వాలు చెలగాటాలు ఆడుతున్నాయన్నారు.అధికారుల ఇష్ట రాజ్యానికి సరియైన తరీకాలో మెడలు ఊపుతున్న ప్రభుత్వాన్ని చూస్తుంటే నిరుద్యోగులకు న్యాయం జరిగే ఆస్కారం కనిపించడం లేదన్నారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 నియామక ప్రక్రియ విడుదల చేసినది మొదలుకొని పరీక్షలు నిర్వహించిన విధానం, మూల్యాంకనం,ఫలితాలు మొత్తంగా కలుపుకొని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అకౌంట్స్ నుండి ఏ ఏ అధికారులకు ఏఏ అధ్యాపకులకు ఏ ఉద్యోగులకు ప్రక్రియ పూర్తయ్యేంతవరకు డబ్బులు తర్జుమా చేయబడ్డాయో వాటిని ఆధారంగా మూల్యాంకనం చేసిన అధికారుల జాబితా పేపర్స్ సిద్ధపాటు చేసిన అధికారుల జాబితా ప్రశ్న పత్రాలకు జవాబుకి తయారుచేసిన అధికారుల జాబితా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తూ జిల్లాల వారీగా జోనల్ వారీగా పరీక్షలు నిర్వహించిన అధికారుల జాబితా వాళ్ల వాళ్ల వ్యక్తిగత చరిత్రల ఆధారాలను న్యాయస్థానాలు తప్పకుండా పసిగట్టాలన్నారు.అసలు కైతే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన జరిగాక ఏ రకమైన కొత్తదనం జరుగుతుందో నేటి వరకు అవలంబిస్తున్న విధి విధానాల ఆధారాలను వెల్లడించాలన్నారు.ఇంకెంతకాలం ఆధారాలు దాస్తారో అధికారుల బాగోతాలు బయటపడే రోజులు తప్పకుండా వస్తాయన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగులకు నిజాయితీగా న్యాయం చేయాలేని అధికారులు ప్రభుత్వం చివరకు వ్యాపారాలకు వాడుకోవడానికి కూడా వెనుకాడడం లేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కష్టం నిరుద్యోగులది పదవులు అధికారులు అధికారం రాజకీయ నాయకులవని విశ్లేషించారు. ఎవరి కష్టాన్ని ఎవరు అనుభవిస్తున్నారో తెలంగాణ ప్రజలు లెక్కలతో సహా తీరుస్తారని వాటికోసం తెలంగాణ రాష్ట్రంలో మేధస్సుతో కూడిన పరోతరం ఉద్యమాలు ప్రారంభమయ్యాయన్నారు.

# జితేంద్ర నాధుని జయకేతనం

మొదటి పేజీ తరువాయి



సామాన్య ప్రజల రక్షణార్థం పోలీస్ స్టేషన్లను తను అనుకున్న స్థాయిలో మెరుగుపరిచి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీస్ సిస్టంను ముందుకు నడిపించడంలో, మార్చడంలో ఎంతో కృషి చేశారన్నారు.హైదరాబాద్ జంట నగరాలలో పెరిగిపోయిన మాదకద్రవ్యాల ముఠాలను డ్రగ్స్ ముఠాలను వ్యభిచారం ముఠాలను,అక్రమ వ్యాపార ముఠాలను, ఎక్కడికక్కడ ఏరిపారేసి తెలంగాణ రాష్ట్రానికి ఒక కొత్త రకమైన సంస్కృతిని నిర్మించారన్నారు.యువత పెను ప్రమాదాలకు లోనవుతున్న సందర్భాల్లో ట్రాఫిక్ నియమాలను కఠిన తరం చేసి యువత ప్రాణాలతో పాటు ప్రజల ప్రాణాలను ఉన్న పాటుగా ఆదుకోగలిగేరన్నారు. ఈ రకంగా చెప్పుకుంటూ పోతే తన నిర్వ హించిన ఉన్నతమైన పదవికి అనుకున్న స్థాయి కన్నా ఎక్కువ న్యాయం చేయగలిగారని తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు జర్నలిస్టు సమాజం కూడా భావిస్తుందన్నారు.ప్రభుత్వ రంగంలో ఏ శాఖలోనైనా లొసుగులు ఉంటాయి గాని ప్రజా ప్రయోజనార్థం పనిచేయగల సమర్థత మాత్రం చాలా తక్కువ మంది అధికారులు కలిగి ఉంటారన్నారు.అలాంటిది ఎంతో ఉన్నతమైన హొదాలో ఉండి చాలా సున్నితమైన మనస్తత్వంతో పాటు సాధారణమైన వ్యక్తిత్వ స్వభావాన్ని కనపరచిన ఆజానుబాహులై మన పోలీస్ బాస్ అమృత స్వరం లాంటి చిరునవ్వుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో ప్రభావితం చేయడంతోపాటు అందరి పెన్నిధి ప్రజా ఆపద్బాంధవుడుగా వెలుగుందిన తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా తను రాష్ట్ర ప్రజల కోసం ఏర్పరచిన స్వీయ నిర్ణయాలన్నీ ఆశయాలతో కూడుకొనినవై అంచెలంచెలుగా అమలుపరచబడి తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దబడే విధంగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు. వృత్తిపరంగా మాత్రమే విరమణ తీసుకుంటున్నప్పటికిని తన మేధాశక్తి తన దృఢమైన సంకల్పం ప్రజాసేవ కోసం ప్రజా రక్షణ కోసం ఎల్లవేళలా కృషి చేయబడాలని అదేవిధంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

**హృదయపూర్వక శుభాకాంక్షలు..**

తెలంగాణ రాష్ట్ర డీజీపీగా విజయవంతంగా తన పదవీకాలాన్ని పూర్తి చేసి, ప్రజాసేవలో అపూర్వమైన ముద్ర వేసిన డైనమిక్ ఆఫీసర్ డాక్టర్ జితేందర్ ఐపీఎస్. నీతి నిజాయితీకి జీవం పోసిన ఉన్నత అధికారి. ప్రజల హృదయాలను గెలుచుకున్న మహోన్నత మహారాజు ఇలాంటి మహనీయుడికి మనమందరం హృదయపూర్వకంగా జై భీమ్లతో శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.మీ సేవలు మా స్ఫూర్తి మీ నిజాయితీ మా మార్గదర్శకం మీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జీవించడంలో ఎంతో గర్వం దాగుందని భావిస్తాం.మీ ఆశయ సాధన కోసం శిరసా వహించిముందుకు సాగుతాం.

# సాగర్‌కు భారీగా వరదనీరు

**26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత**

**నాగార్జునసాగర్,సెప్టెంబర్29(జై భీమ్ న్యూస్):**

ఎగువన కురుస్తోన్న వర్షాలతో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద పొటెత్తింది. సోమవారం రాత్రి సాగర్‌ప్రాజెక్ట్‌కు ఉధృతంగా వరద నీరు రావడంతో26 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు అధికారులు. ప్రాజెక్ట్‌కు 6,25,810 క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో వస్తుండగా.. ప్రాజెక్ట్ ఇప్పటికే నిండుకుండలా ఉండటంతో వచ్చిన నీటిని వచ్చినట్లే కిందకు వదులుతున్నారు అధికారులు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం585.20 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో 295.010.టీఎంసీల నీరు నిల్వ ఉంది. జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. నాగార్జున సాగర్ డ్యాంకు భారీగా వరద పొటెత్తడంతో దిగువ ప్రాంత ప్రజలకు ప్రాజెక్ట్ అధికారులు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుతం ప్రాజెక్ట్?కు 6 లక్షల ఇన్ ఎ÷-లో వస్తుండగా వరద మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. దిగువ కృష్ణ పరివాహక ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు, పశు వుల కాపరులు, సమీప గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

## ప్రజల ఐక్యతకు పునాది వేసే నవరాత్రి పర్వదినాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి(జై భీమ్ న్యూస్)**

రాయపర్తి మండలంలోని తిరుమలయపల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించి గ్రామ ప్రజల శ్రేయస్సు,ఆరోగ్యం, సంపద,శాంతి కోసం ప్రార్థనలు చేశారు. తరువాత గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేయడంతో ఈ మహాన్నదానం ఉత్సవాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "నవరాత్రి పర్వదినాలు మనకు ధైర్యం, శక్తి,సమైక్యతను ప్రసాదించే శుభదినాలు.పండుగల ద్వారా ప్రజల మధ్య ఐక్యత, స్నేహభావం పెరుగుతాయి. మన సంప్రదాయాల సౌందర్యాన్ని ఇలాంటివి మరింత బలపరుస్తాయి" అని పేర్కొన్నారు. ఉత్సవాల్లో మండల పార్టీ శ్రేణులు బిళ్ళ సుదీర్ రెడ్డి,గ్రామ పెద్దలు ముద్రబోయిన వెంకటేశ్వర్లు,కమిటీ సభ్యులు,మహిళలు,యువత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## హసన్పర్తి చేన్నంగి చెరువు వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలు పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**హసన్పర్తి విగ్నేశ్వర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు**

**సద్దుల బతుకమ్మ సందర్భంగా స్వయంగా బతుకమ్మ ను హసన్పర్తి పెద్ద చెరువులో నిమర్జనం చేసిన ఎమ్మెల్యే నాగరాజు**



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హాసన్పర్తి చిన్నగి చెరువు మరియు పెద్ద చెరువు వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆడ బిడ్డలందరితో కలిసి ఆడి పాడిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు తొలుత హాసన్పర్తి నాయకులు ఎమ్మెల్యే నాగరాజు ని శాలువాతో సత్కరించి బతుకమ్మ సంబరాలకు ఘన స్వాగతం పలికారు.అనంతరం విగ్నేశ్వర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబించే గొప్ప పండుగ. సద్దుల బతుకమ్మ రోజు ప్రతి ఇంటిలో ఆడపిల్లలు, మహిళలు పూలతో బతుకమ్మను అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడిపాడుతూ సంబరాలు చేసుకోవడం మన సంప్రదాయాన్ని, ఐక్యతను మరింత బలపరుస్తుంది. ఈ పండుగ సమాజంలో సఖ్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడమే కాకుండా, ప్రకృతితో మన అనుబంధాన్ని కూడా గుర్తు చేస్తుంది.ప్రజలందరికీ ఈ సద్దుల బతుకమ్మ శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం, ఆనందం తీసుకురావాలని కోరుకుంటున్నాను" అని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, ఎల్.ఐ.సి వెంకన్న, వీసం సురేందర్ రెడ్డి, ఆరెల్లి వెంకటస్వామి, గొర్రె కిరణ్, తాళ్ల మధు,గరిగ రాజు, పెద్దమ్మ నరసింహారావు, పోతరాజ్ ప్రభాకర్, వేల్పుల సంపత్, వల్లాల గంగన్న, పల్లెపూ ఆనుష,శీలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఇద్దరు ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

జై భీమ్ న్యూస్ వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ నిన్నటి రోజున ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్ స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న డి. విశ్వేశ్వర్ ను గీసుగొండ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా ఇదే పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏ. మహేందర్ ను పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్ స్పెక్టర్ గా బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఇద్దరు సబ్ -ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

జై భీమ్ న్యూస్ వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు సబ్–ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ నిన్నటి రోజున ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న కె. వంశీ కృష్ణ ను సంగెం పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా ఇదే పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎల్. నరేష్ ను మీల్స్ కాలనీ ఎస్. ఐగా బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ పేర్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి





జై భీమ్ న్యూస్ వరంగల్

పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు నివాసంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బతుకమ్మను పేర్చి ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవం పల్లె ప్రకృతి సాంప్రదాయాలకు నిలుటద్దంలా తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఊరూ వాడా ఏకమై ఆటా పాటలతో గౌరమ్మను కొలుస్తూ ప్రకృతిని ఆరాధించేమన సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా.తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలకు, ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.

## నందనం రైతు సేవా సహకార సంఘం (ఎఫ్.ఎస్.సి.ఎస్) యొక్క 53వ మహాజన సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు






జై భీమ్ న్యూస్ వరంగల్

నందనము రైతు సేవా సహకార సంఘం, 53వ మహాజన సభలో మార్నేని రవీందర్ రావు సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు పరిపాలన నివేదిక, ఆర్థిక సంవత్సరము బ్యాంకు, సొసైటీ యొక్క జమ, ఖర్చు, లాభనష్టాలు, ఆస్తులు అప్పుల మహాజన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగిందనీ సహకార సంఘాలలోని సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు ఉచితమైన బ్యాంకులు సేవలు అందిస్తున్నామని,కేవలం వ్యవసాయ రుణములె కాక ఇతర వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకంగా రుణ సేవలు అందిస్తున్నామనీ, డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నామని తెలియజేశారు..మార్ట్ (సూపర్ మార్కెట్) ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయం 5 లక్షలు,ఫర్టీలైజర్ ద్వారా 8 లక్షల రూపాయలు,ఇతర వ్యాపారాల ద్వారా సొసైటీ కి 8 లక్షల వరకు ఆదాయం వచ్చిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, డైరెక్టర్లు బుచ్చి రెడ్డి, ఎలెంద్ర,రామచంద్రం, యేసొబు,సంపత్ రావు,కుమార్, బాబు,సీఈఓ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పలు దేవాలయాలను దుర్గామాత మండపాలను పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సందర్శన

జై భీమ్ న్యూస్ హన్మకొండ

ఈ రోజు ఉదయం హన్మకొండలో గల శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వర దేవాలయాన్ని నాయిని రాజేందర్ రెడ్డి,తన అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి సందర్శించి ఆలయ పండితుల వేదమంత్రాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం 54వ డివిజన్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని సందర్శించి పూజాలు నిర్వహించారు.ఆ తరువాత 4వ డివిజన్లో ఫ్రెడ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యంత భారీ దుర్గామాత విగ్రహన్ని దర్శించుకున్నారు, ఈ సందర్బంగా 52 అడుగుల భారీ విగ్రహన్ని ప్రతిష్టించిన కమిటీ సభ్యులను అభినందించారు. కాజీపేటకు చెందిన కడిపికొండ, విష్ణుపురి వాటర్ ట్యాంక్ పోలిస్ స్టేషన్ వద్దగల మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు.అలాగే వరంగల్ మాట్టెవాడలో, ఎం.జి.ఎం కూడలిలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాలను సందర్శించి దుర్గామాతను దర్శించుకున్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, తొమ్మిదిరోజులు నిష్ఠతో భక్తి శ్రద్దలతో ఉత్సావాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు, అమ్మవారి దయ కరుణ కటాక్షలతో నియోజకవర్గ ప్రజలందరూ



ఆయురారోగ్యాలతో సంతోషంగ ఉండాలని ప్రార్థించానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్,



సయ్యద్ విజయ శ్రీ రజాలి,గుంటి శ్రీనివాస్, రవీందర్, కాంగ్రెస్ బ్లాక్ ప్రెసిడెంట్లు స్థానిక డివిజన్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాటిలైట్ హ్యాకింగ్‌తో హైడెఫినిషన్ సినిమాలు

**సినీ రంగానికి రూ.3,700 కోట్ల నష్టం**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

సినిమా పైరసీలో కొత్త పద్ధతి వెలుగులోకి వచ్చింది. థియేటర్లలో కెమెరాలతో రికార్డు చేయడం కాదు, నేరుగా డిజిటల్ శాటిలైట్లను హ్యాక్ చేసి సినిమాలను హైడెఫినిషన్ కాపీలుగా మార్చి పైరసీ చేస్తున్న ముఠాను హైదరాబాద్ పోలీసులు బట్టబయలు చేశారు. సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు ప్రకారం, ఈ విధానంతో పైరసీ చేసిన సినిమాలు ఒరిజినల్ కాపీలతో సమానంగా ఉండడంతో ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లకుండా నేరుగా ఆన్‌లైన్‌లోనే వీక్షించే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో తెలుగు సినీ పరిశ్రమకే రూ.3,700 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. పాట్నాకు చెందిన అశ్వనీ కుమార్ అనే నిందితుడు శాటిలైట్, డిజిటల్ మీడియా సర్వర్లలోకి ప్రవేశించే నైపుణ్యం కలిగి ఉన్నాడు. అతడు గతంలో ఎన్నికల కమిషన్ సహా పలు ప్రభుత్వ వెబ్‌సైట్లను హ్యాక్ చేసి ఉద్యోగుల వివరాలు, జీతాల సమాచారాన్ని దొంగిలించాడు. బిహార్‌లోని అతని ఇంటిని తనిఖీ చేసిన పోలీసులకు 22 సీసీటీవీ కెమెరాలతో ఏర్పాటు చేసిన భద్రతా వ్యవస్థ కనిపించింది. పైరసీ కాపీలను అప్‌లోడ్ చేయడానికి నిందితులు నెదర్లాండ్స్ ఐపీ అడ్రస్‌లు వినియోగించారు. మొదట సినిమాలను టెలిగ్రామ్ ఛానళ్ల ద్వారా పంపి, తర్వాత టొరెంట్ సైట్లలో అప్‌లోడ్ చేసేవారు. ప్రకటనలు, బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల ద్వారా ఈ ముఠా కోట్ల రూపాయలు సంపాదించింది. చెల్లింపులన్నీ క్రిప్టో కరెన్సీల రూపంలో జరిగాయి. ప్రధాన నిందితుడు కిరణ్ దాదాపు లక్ష డాలర్ల వరకు ఆదాయం పొందినట్లు పోలీసులు గుర్తించారు. ఈ పైరసీ ముఠాకు నెదర్లాండ్స్, దుబాయ్ కేంద్రాల ముఠాలతో సంబంధాలు ఉన్నట్లు సీవీ ఆనంద్ వెల్లడించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రథమ కర్తవ్యం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ



జై భీమ్ న్యూస్ మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి,ఐపీఎస్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన పౌరులను కలిసారు. ఈ సందర్భంగా మొత్తం 14 వినతిపత్రాలు స్వీకరించారు. ప్రతి పిర్యాదును శ్రద్ధగా విన్న ఎస్పీ , సంబంధిత విభాగాల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వాటిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్న ముఖ్యాంశాలు:ప్రజల ప్రతి సమస్యను గౌరవప్రదంగా విని తక్షణ చర్యలు తీసుకుంటామని, త్వరితగతిన న్యాయం జరగేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, పారదర్శకతతో సేవలు అందించడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని తెలిపారు. జిల్లా ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ భరోసా నిస్తుంది అని ఎస్పీ హామీ ఇచ్చారు.



## ప్రతి బస్తీలో ఆర్.ఎస్.ఎస్ శాఖలు ఏర్పాటు చేయాలి

**ప్రచారక్ కడమంచి విగ్నేశ్వర్**





హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హనుమకొండ పట్టణంలోని వడ్డేపల్లి బస్తీ కనకదుర్గ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో విజయదశమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆర్.ఎస్.ఎస్ వరంగల్ విభాగ్ ప్రచారక్ కడమంచి విగ్నేశ్వర్ ప్రధాన వక్తగా హాజరై స్వయంసేవకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యక్తులను తీర్చిదిద్దే కేంద్రాలైన ఆర్.ఎస్.ఎస్ శాఖలను నగరంలోని ప్రతి బస్తీలో ప్రారంభించాలి అని పిలుపునిచ్చారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేశహితం కోరే ప్రతి స్వయంసేవకుడు తన నివాస ప్రాంతంలో శాఖను నెలకొల్పాలని కోరారు. ఆయన ఇంకా మాట్లాడుతూ... సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వస్తువుల వినియోగం, కుటుంబ ప్రబోధన, పౌర విధుల ఆచరణ వంటి ఐదు అంశాలపై ప్రతి భారతీయుడిని చైతన్యపరచాలని స్వయంసేవకులు కృషి చేయాలన్నారు. కులం, భాష, వర్గం, వర్ణం పేరుతో సమాజాన్ని చీల్చే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కొన్ని లక్షల మంది స్వయంసేవకుల బలిదానం ఫలితంగానే ఆర్.ఎస్.ఎస్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కిట్స్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో ఆర్.ఎస్.ఎస్ కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ వేడుకలో ఆర్.ఎస్.ఎస్ వరంగల్ విభాగ్ సహ సంఘ్ చాలాక్ పెద్దిరెడ్డి మల్లారెడ్డి, భవానినగర్ సంఘ్ చాలాక్ డాక్టర్ కోదాటి సుధాకర్ రావు, కార్యవాహ వి.వి.ఆర్, ఆచార్యులు, గణవేషధారి స్వయంసేవకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా ఎం. హరిత బాధ్యతలు స్వీకరణ

రాజన్న సిరిసిల్ల జై భీమ్ న్యూస్



జిల్లా సమీకృత కార్యాలయంలో కొత్త కలెక్టర్‌గా ఎం. హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయానికి చేరుకున్న ఆమెకు జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం తన ఛాంబర్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తరువాత వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలుసుకున్నారు. గమనించదగిన విషయం ఏంటంటే, ఇంతకుముందు కలెక్టర్‌గా పనిచేసిన సందీప్ కుమార్ జా వివాదాస్పద నిర్ణయాలు, పనితీరుతో హైకోర్టు, ప్రభుత్వ పెద్దల ఆగ్రహానికి గురై వేటు వేయబడిన సంగతి తెలిసిందే.

# సరస్వతీమాత అలంకార దర్శనంతో భక్తుల పులకరింత

**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వహించి, సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని సరస్వతీమాత అలంకారంలో దర్శనమిచ్చేలా పూజలు జరిపారు. అలంకరించిన అమ్మవారి దర్శనం వల్ల సాధకులకు సకల విద్యలు లభిస్తాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. సోమవారం అమ్మవారికి ఉదయం భద్రపీఠ సేవ, సాయంత్రం అశ్వవాహన సేవ ప్రత్యేకంగా నిర్వహించారు. మంగళవారం రోజున భద్రకాళి అమ్మవారి జన్మోత్సవం జరగనుంది. దుర్గ భద్రకాళిగా కోటి యోగిని గణములతో ప్రాదుర్భావం చెందిన రోజు ఇదే. అంతేకాక, బతుకమ్మ పండుగ కూడా దుర్గాష్టమి రోజే ఉద్భవించిందని, ఆ సందర్భంగానే చద్దులు చేసే సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతోందని ఆలయ వర్గాలు గుర్తుచేశాయి. సోమవారం ఉత్సవాలకు సందెపూడి రవిశంకర్ మానస దంపతులు, ముప్పిడి సుధీర్ రెడ్డి అర్పిత దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. వారికి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి, ప్రత్యేక ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి.



## కే.యూ గణిత శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా ఆచార్య పి.మల్లారెడ్డి నియామకం



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ యూనివర్సిటీ గణిత శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అద్యక్షులు గా సీనియర్ గణిత శాస్త్ర ఆచార్యులు ఆచార్య పి. మల్లారెడ్డి ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం రెండు సంవత్సరాల కాలానికి నియమించారు. ఆచార్య పి. మల్లారెడ్డి, ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధికారి డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య నుంచి బాధ్యతలను స్వీకరించబోతున్నారు. ఆచార్య పి. మల్లారెడ్డి 2010-12 కాలంలో మొదటిసారిగా పాఠ్య ప్రణాళిక అద్యక్షులు గా సేవలు అందించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య పి.మల్లారెడ్డి ని అభినందించారు.

## సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పర్వతగిరి జై భీమ్ న్యూస్**

పర్వతగిరి మండల కేంద్రంలో ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ పండగ సంబరాల్లో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని తన నివాసంలో జరిగిన ఈ వేడుకల్లో ఆయన స్వయంగా బతుకమ్మ ఆడుతూ, స్థానిక మహిళలు, గ్రామ ప్రజలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. తన సాన్నిధ్యంతో పండగ వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది. గ్రామ ప్రజలతో కలిసి ఆనందాన్ని పంచుకున్న దయాకర్ రావుని మహిళలు, యువతులు ఘనంగా ఆహ్వానించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయ వైభవానికి ప్రతీక అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ ఆదేశం



**పెద్దపల్లి జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని అధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు గర్భధారణ గుర్తింపు నుంచి ప్రసవం వరకు ప్రభుత్వ వైద్య సహాయం పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏఎన్‌సి రిజిస్ట్రేషన్లు, టీకాలు శాతంమీద శాతం పూర్తయ్యేలా చూడాలని సూచించారు. అలాగే ఆర్‌బీఎస్‌కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని, పాఠశాలల్లో పిల్లల ఆరోగ్య పరిస్థితిని తరచూ తనిఖీ చేసి, అవసరమైన వారికి తక్షణమే వైద్యం అందేలా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను, ప్రభుత్వ వైద్యసేవలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా అందరూ కృషి చేయాలి అని పేర్కొన్నారు.

## జఫర్గడ్ ఎస్సై రామ్ చరణ్‌పై వరంగల్ సీపీ సస్పెన్షన్ వేటు

**జఫర్గడ్. జై భీమ్ న్యూస్**



వర్ధన్నపేట ఏసీపీ పరిధిలోని జఫర్గడ్ ఎస్సై రామ్ చరణ్ ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. జఫర్గడ్ ఎస్సైగా పనిచేస్తున్న రామ్ చరణ్ ఫిర్యాదారుల నుండి డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసు ఉన్నతధికారులు విచారణ జరిపి సీపీకి నివేదిక అందించారు. సిపీ కి అందిన నివేదిక మేరకు రామ్ చరణ్ ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర ఎస్సైగా పనిచేస్తూన్న సమయంలో ఉప్పరగూడెం గ్రామ సర్పంచ్ భర్తను కొట్టినట్లు ఆరోపణలు రావడంతో గతంలో కూడా ఒకసారి సస్పెండ్ కు గురయ్యారు.

## కే.యూ విద్య కళాశాల నూతన ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా డాక్టర్. నల్లాని శ్రీనివాస్ నియామకం





**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయ విద్యా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా, ఇంచార్జ్ విభాగాధిపతి (దూర విద్య) గా డాక్టర్ నల్లాని శ్రీనివాస్‌ను నియమిస్తూ, వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక సంవత్సరం లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం నుండి స్వీకరించారు. డాక్టర్ శ్రీనివాస్ నియామకాన్ని బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఎస్సై రామారావు బదిలీ

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

సుబేదారి పోలీస్ స్టేషన్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న బి.రామారావు ను జఫర్ ఘడ్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## కే.యూ డిగ్రీ రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదలు


**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ యూనివర్సిటీ లో మే 2025 న నిర్వహించిన డిగ్రీ మొదటి, రెండవ, మూడవ, నాల్గవ సెమిస్టర్ "పునర్ ముల్యంకన" పలితాలను నేడు వెల్లడించినట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చు అని వెల్లడించారు.

## తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**అక్టోబర్ 9 నుంచి ఎన్నికల కోడ్ అమలు**

**జై భీమ్ న్యూస్ (హైద్రాబాద్)**



అనుబంధం - I

విడతలవారీ పోలింగు వివరములు

| క్రమ.సం. | ఎన్నికల కార్యక్రమము | మండల / జిల్లా ప్రజా పరిషత్ సాధారణ ఎన్నికలు, 2025 – మొదటి విడత | మండల / జిల్లా ప్రజా పరిషత్ సాధారణ ఎన్నికలు, 2025 – రెండవ విడత | గ్రామ పంచాయతీ ఎన్నికలు, 2025 – మొదటి విడత | గ్రామ పంచాయతీ ఎన్నికలు, 2025 – రెండవ విడత | గ్రామ పంచాయతీ ఎన్నికలు, 2025 – మూడవ విడత |
|---|---|---|---|---|---|---|
| 1 | (ఎ) రిటర్నింగు అధికారిచే ఎన్నికల నోటీసును జారీ చేయవలసిన తేదీ | 09.10.2025 (గురువారము) (ఉ.10.30 గం. నుండి సా.5:00 గం. ల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చును) | 13.10.2025(సోమవారము) (ఉ.10.30 గం. నుండి సా.5:00 గం. ల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చును) | 17.10.2025 (శుక్రవారము) (ఉ.10.30 గం. నుండి సా.5:00 గం. ల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చును) | 21.10.2025(మంగళవారము) (ఉ.10.30 గం. నుండి సా.5:00 గం. ల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చును) | 25.10.2025 (శనివారము) (ఉ.10.30 గం. నుండి సా.5:00 గం. ల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చును) |
| | (బి) రిటర్నింగు అధికారిచే గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రదర్శించవలసిన తేదీ | 09.10.2025 (గురువారము) | 13.10.2025(సోమవారము) | 17.10.2025(శుక్రవారము) | 21.10.2025(మంగళవారము) | 25.10.2025 (శనివారము) |
| 2 | నామినేషన్లను దాఖలు చేయుటకు ఆఖరి తేదీ | 11.10.2025 (శనివారము) (సా: 5:00 గం.ల వరకు) | 15.10.2025 (బుధవారము) (సా: 5:00 గం.ల వరకు) | 19.10.2025 (ఆదివారము) (సా: 5:00 గం.ల వరకు) | 23.10.2025 (గురువారము) (సా: 5:00 గం.ల వరకు) | 27.10.2025(సోమవారము) (సా: 5:00 గం.ల వరకు) |
| 3 | నామినేషన్ల పరిశీలన | 12.10.2025(ఆదివారము) (సా: 5:00 గం.ల వరకు) | 16.10.2025 (గురువారము) (సా: 5:00 గం.ల వరకు) | 20.10.2025(సోమవారము) (సా: 5:00 గం.ల వరకు) | 24.10.2025 (శుక్రవారము) (సా: 5:00 గం.ల వరకు) | 28.10.2025(మంగళవారము) (సా: 5:00 గం.ల వరకు) |
| 4 | చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా | 12.10.2025 (ఆదివారము) (సా: 5:00 గం.ల తర్వాత) | 16.10.2025 (గురువారము) (సా: 5:00 గం.ల తర్వాత) | 20.10.2025(సోమవారము) (సా: 5:00 గం.ల తర్వాత) | 24.10.2025 (శుక్రవారము) (సా: 5:00 గం.ల తర్వాత) | 28.10.2025(మంగళవారము) (సా: 5:00 గం.ల తర్వాత) |
| 5 | అప్పీళ్ళకు చివరి తేదీ | 13.10.2025 (సోమవారము) (సా: 5:00 గం.ల వరకు.) | 17.10.2025 (శుక్రవారము) (సా: 5:00 గం.ల వరకు.) | 21.10.2025(మంగళవారము) (సా: 5:00 గం.ల వరకు.) | 25.10.2025 (శనివారము) (సా: 5:00 గం.ల వరకు.) | 29.10.2025 (బుధవారము) (సా: 5:00 గం.ల వరకు.) |
| 6 | అప్పీళ్ళ పరిష్కరణకు చివరి తేదీ | 14.10.2025(మంగళవారము) (సా: 5:00 గం.ల లోపు) | 18.10.2025 (శనివారము) (సా: 5:00 గం.ల లోపు) | 22.10.2025 (బుధవారము) (సా: 5:00 గం.ల లోపు) | 26.10.2025 (ఆదివారము) (సా: 5:00 గం.ల లోపు) | 30.10.2025 (గురువారము) (సా: 5:00 గం.ల లోపు) |
| 7 | అభ్యర్థిత్వము ఉపసంహరణకు చివరి తేదీ | 15.10.2025 (బుధవారము) (మ: 3:00 గం.ల లోపు) | 19.10.2025 (ఆదివారము) (మ: 3:00 గం.ల లోపు) | 23.10.2025 (గురువారము) (మ: 3:00 గం.ల లోపు) | 27.10.2025 (సోమవారము) (మ: 3:00 గం.ల లోపు) | 31.10.2025 (శుక్రవారము) (మ: 3:00 గం.ల లోపు) |
| 8 | పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయు తేదీ | 15.10.2025 (బుధవారము) (మ: 3:00 గం.ల తర్వాత) | 19.10.2025 (ఆదివారము) (మ: 3:00 గం.ల తర్వాత) | 23.10.2025 (గురువారము) (మ: 3:00 గం.ల తర్వాత) | 27.10.2025 (సోమవారము) (మ: 3:00 గం.ల తర్వాత) | 31.10.2025 (శుక్రవారము) (మ: 3:00 గం.ల తర్వాత) |
| 9 | పోలింగు నిర్వహించుటకు తేదీ | 23.10.2025 (గురువారము) (ఉ: 7:00 గం.ల నుండి మ: 1:00 గం.ల వరకు) | 27.10.2025(సోమవారము) (ఉ: 7:00 గం.ల నుండి మ: 5:00 గం.ల వరకు) | 31.10.2025 (శుక్రవారము) (ఉ: 7:00 గం.ల నుండి మ: 1:00 గం.ల వరకు) | 04.11.2025 (మంగళవారము) (ఉ: 7:00 గం.ల నుండి మ: 1:00 గం.ల వరకు) | 08.11.2025 (శనివారము) (ఉ: 7:00 గం.ల నుండి మ: 1:00 గం.ల వరకు) |
| 10 | ఓట్ల లెక్కింపు జరుపు తేదీ | 11.11.2025(మంగళవారము) (ఉ: 8:00 గం.ల నుండి) | 11.11.2025(మంగళవారము) (ఉ: 8:00 గం.ల నుండి) | 31.10.2025 (శుక్రవారము) (మ: 2:00 గం.ల నుండి) | 04.11.2025(మంగళవారము) (మ: 2:00 గం.ల నుండి) | 08.11.2025 (శనివారము) (మ: 2:00 గం.ల నుండి) |

రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల జాతరకు తెరలేచింది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో అక్టోబర్ 9 నుంచి ఎన్నికల నియమావళి (ఎలక్షన్ కోడ్) అమల్లోకి రానుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశ ఎన్నికలు అక్టోబర్ 23న, రెండో దశ ఎన్నికలు అక్టోబర్ 27న జరగనున్నాయి. అనంతరం సర్పంచ్ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతాయి. వీటిని అక్టోబర్ 31, నవంబర్ 4 మరియు నవంబర్ 8 తేదీల్లో నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో కొత్త ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై ఆంక్షలు విధించబడతాయి. అదే విధంగా అక్రమ నగదు రవాణా, మద్యం పంపిణీ, ప్రలోభాలు వంటి చర్యలపై ఎన్నికల అధికారులు కఠిన నిఘా పెట్టనున్నారు.

**ప్రత్యేక నిబంధనలు...**

సామాన్య ప్రజలు ఒక్కోసారి రూ.50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లవచ్చు. అవసరమైన పత్రాలు లేకుండా అదనంగా డబ్బు కలిగిఉంటే అధికారులు సీజ్ చేస్తారు. బ్యాంకు లావాదేవీల రసీదు, ఆస్తి డాక్యుమెంట్లు లేదా వ్యాపార బిల్లులు చూపితేనే పెద్ద మొత్తంలో నగదు అనుమతించబడుతుంది. ఎన్నికల ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొని, నియమావళిని పాటించాలని ఎన్నికల సంఘం విజ్ఞప్తి చేసింది.

## ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలి సిరోలు ఎస్సై




**సిరోలు. జై భీమ్ న్యూస్**

మహిళలకు ఆటంకం కలిగిస్తే ఉపేచించేదే లేదు. మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ గంద్ర సంతోష్. మహబూబాద్ జిల్లా సిరోలు మండలంలోని మహిళలు సద్దుల బతుకమ్మ పండగను భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆటపాటలు ఆడుతూ గౌరమ్మ కొలుచుకునే ఆడపడుచులను మద్యం మత్తులో వారికి ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని సీరోలు ఎస్ఐ సంతోష్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సద్దుల బతుకమ్మ,దసరా పండగ జరుపుకునే మహిళలను మద్యం మత్తులో ఆకతాయిలు ఆటంకాలు కలిగిస్తే వారిపై చర్యలు తీసుకోబడతాదని ఎస్పీ ఆదేశించారు. కావున పండుగను పండుగలాగా జరుపుకోవాలని యువకులకు మద్యం మత్తులోని బైకు రేసింగ్ తో మహిళలపై దూసుకెళ్తూ ఆకతాయి అల్లర్లు చేస్తే వెంటనే 100 కాల్ చేయాలి అని మహిళలను కోరారు. మీరు చేసిన ఫోన్ కాల్ వెంటనే పోలీస్ సిబ్బంది మీకు రక్షణ కల్పిస్తుందని అన్నారు.మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా పండగ శుభాకాంక్షలు తెలిపిన్నారు.

## ములుగు ఎస్పీ చేతుల మీదుగా క్యాష్ రివార్డ్ అందుకున్న కన్నాయి గూడెం ఎస్సై వెంకటేష్

**కన్నాయిగూడెం(జై భీమ్ న్యూస్)**

కన్నాయిగూడ మండలం లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఇనిగాల వెంకటేష్ విధి నిర్వహణలో ప్రత్యేకమైన బాధ్యతతో కృషితో ప్రజలలో మమేకమైతు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో వారికి సాటి లేదు. ఎస్సై సకాలంలో సమస్యలు పరిష్కరించడంతో క్రైమ్ రిపోర్టు తగ్గించడంతో వారిని గుర్తించి ములుగు ఎస్పి శబరిష్ చేతుల మీదుగా క్యాష్ వర్డ్ అందుకోవడం జరిగింది. కన్నాయిగూడెం మండలంలో మారుమూల గ్రామాల్లో తిరిగి నిత్యం వారికి సమాజం పట్ల. విద్య ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ క్రైమ్స్ నిర్మూలించడంలో బాధ్యతగ పనిచేస్తున్న ఎస్సై వెంకటేష్, కన్నాయి గూడెం మండలంలో ఏక్కడ ఏమి జరుగుతుంది. అనేది ముందు ప్రణాళికతో ముందస్తు చర్యలు తీసుకోవడం. వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం విద్యతో జయించే విజయాలను గురించి చెప్పడం. ఏజెన్సీ ప్రాంతంలో యూత్ పక్కదారిన పట్టకుండా విద్య పట్ల క్రీడలపరంగా అవగాహన కల్పిస్తూ గ్రామంలోని యూత్ వాలీబాల్ అందిస్తూ వారిని ప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న విధానాన్ని బట్టి ఎస్పీ గుర్తించి అవార్డు అందజేయడం జరిగిందని తెలియజేశారు

# హాసన్ పర్తి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హాసన్ పర్తి చిన్నంగి చెరువు, పెద్ద చెరువుల వద్ద సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్థానిక నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం హసన్పర్తి విగ్నేశ్వర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. తరువాత ఎమ్మెల్యే నాగరాజు స్వయంగా బతుకమ్మను చిన్నగి చెరువులో నిమజ్జనం చేసి, మహిళలతో కలిసి ఆడిపాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ఆత్మను ప్రతిబింబించే గొప్ప పండుగ. సద్దుల బతుకమ్మ రోజు ప్రతి ఇంటిలో మహిళలు పూలతో బతుకమ్మను అలంకరించి సంబరాలు జరుపుకోవడం మన సంప్రదాయాన్ని, ఐక్యతను బలపరుస్తుంది. ఈ పండుగ సమాజంలో సఖ్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడమే కాకుండా ప్రకృతితో మన అనుబంధాన్ని గుర్తు చేస్తుంది. ఈ సద్దుల బతుకమ్మ ప్రతి ఇంటికీ శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం, ఆనందం తీసుకురావాలి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో బతుకమ్మ ఆడారు.

# నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ములుగు జిల్లా ఎస్పీ





**ములుగు. జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి,ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల గురించి ఆరా తీసి, ప్రతికేసులోను తప్పనిసరిగా సాక్షులకు, ముద్దాయిలకు సమన్లు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని, అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసినందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఆటంకాలు కలిగించే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎవరూ కూడా డబ్బులు, మందు, ఇతర వస్తువులు పంపిణీ చేసి ఓటర్లను ప్రభావితం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి, వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో ఇసుక అక్రమ రవాణ పైన నిఘా ఉంచాలని అన్నారు. చెక్ పోస్టులలో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఇసుక అక్రమ రవాణా ను కట్టడి చేయాలని ఆదేశించారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, డి సి ఆర్ బి డి ఎస్ పి కిషోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కుమార్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సిఐ ములుగు సురేష్, సిఐ వెంకటాపురం రమేష్, సిఐ పస్రా దయాకర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ రాజు, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూరునాగారం రాజ్ కుమార్, ఎస్ఐ మంగపేట సురేష్, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ వాజేడు సతీష్ , ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్సై జగదీష్, మరియు ఐటీ కోర్ టీం, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

# బట్టుపల్లిలో బతుకమ్మ విగ్రహ ఆవిష్కరణ

**సొంత ఖర్చుల తో నిర్మాణం చేసిన 44 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (కాంటెస్ట్ కార్పొరేటర్) రాజరాపు స్వామి**

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ 44 డివిజన్ కడిపికొండ పరిధిలో ఉన్నా బట్టుపల్లి లో బతుకమ్మ విగ్రహా ఆవిష్కరణ ఏర్పాటు చేసినట్లు డివిజన్ అధ్యక్షులు విగ్రహ నిర్మాణా దాత రాజరాపు స్వామి, విగ్రహ దాత జక్కా మహబూబ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే (విశ్రాంత ఐపీస్ ) కె.ఆర్ నాగరాజు హాజరై విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకృతిని ఆరాధించే సంస్కృతి ఒక్క తెలంగాణకే ఉంది అని అన్నారు. తెలంగాణా ఆడపడుచులు అందరూ ఎలాంటి తారతమ్యాలు లేకుండా కలిసి మెలసి ఆడుకునే ఏకైక పండుగ బతుకమ్మ అన్నారు. ఒకప్పుడు తెలంగాణకే పరిమితమైన బతుకమ్మ పండుగ నేడు విశ్వవ్యాప్తం కావడం గర్వంగా ఉందని వెల్లడించారు.విగ్రహ నిర్మాణ దాత 44 డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు రాజారాపు స్వామి మాట్లాడుతు తెలంగాణ పండుగల విశిష్టతను భావితరాలకు అందిస్తూ మన సంస్కృతి, సంప్ర దాయాలను కాపాడుకోవాలని పేర్కొన్నారు. ప్రజలందరూ సంతోషకర వాతావరణంలో బతుకమ్మ, దసరా పండుగలను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్,హన్మకొండ జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు బంక సరళ,మాజీ పిఏసిచైర్మెన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి,కాజీపేట మండలపార్టీ అధ్యక్షురాలు నీలం రజిని,మండల పార్టీ అధ్యక్షులు కారంపల్లి శ్రీనివాస్ రెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షులు జక్కుల సదానందం,రాజీవ్ గృహకల్ప కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు సిలువేరు కర్ణాకర్,మహిళ అధ్యక్షురాలు ఇమ్మడి ఝాన్సీ,కాగిత కవిత,కాగిత శ్రీనివాస్,సీనియర్ నాయకులు రాజరాపు కిరణ్,బల్లాల దయాకర్,నాగపూరి శ్రీకాంత్,చీమల రాజుకుమార్ ప్రజా ప్రతినిధులు,నాయకులు,మహిళలు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు ఎస్పి చేతుల మీదుగా క్యాష్ రివార్డ్ అందుకున్న కన్నాయి గూడెం ఎస్సై వెంకటేష్



**కన్నాయిగూడెం. జై భీమ్ న్యూస్**

కన్నాయిగూడ మండలం లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఇనిగాల వెంకటేష్ విధి నిర్వహణలో ప్రత్యేకమైన బాధ్యతతో కృషితో ప్రజలలో మమేకమైతు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో వారికి సాటి లేదు. ఎస్సై సకాలంలో సమస్యలు పరిష్కరించడంతో క్రైమ్ రిపోర్టు తగ్గించడంతో వారిని గుర్తించి ములుగు ఎస్పి శబరిష్ చేతుల మీదుగా క్యాష్ వర్డ్ అందుకోవడం జరిగింది. కన్నాయిగూడెం మండలంలో మారుమూల గ్రామాల్లో తిరిగి నిత్యం వారికి సమాజం పట్ల. విద్య ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ క్రైమ్స్ నిర్మూలించడంలో బాధ్యతగ పనిచేస్తున్న ఎస్సై వెంకటేష్, కన్నాయి గూడెం మండలంలో ఏక్కడ ఏమి జరుగుతుంది. అనేది ముందు ప్రణాళికతో ముందస్తు చర్యలు తీసుకోవడం. వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం విద్యతో జయించే విజయాలను గురించి చెప్పడం. ఏజెన్సీ ప్రాంతంలో యూత్ పక్కదారిన పట్టకుండా విద్య పట్ల క్రీడలపరంగా అవగాహన కల్పిస్తూ గ్రామంలోని యూత్ వాలీబాల్ అందిస్తూ వారిని ప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న విధానాన్ని బట్టి ఎస్పీ గుర్తించి అవార్డు అందజేయడం జరిగిందని తెలియజేశారు

## వడ్డేపల్లి పరిధిలోని శ్యామల దుర్గదాస్ (ఎస్.డి.డి) కాలనీ పార్కులో సద్దుల బతుకమ్మ వేడుకలు



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

హన్మకొండ వడ్డేపల్లి శ్యామల దుర్గదాస్ (ఎస్.డి.డి) కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కాలనీ పార్కులో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాలతో నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళా సోదరి మణులు సంప్రదాయ వేషధారణలో అలంకరించుకొని బతుకమ్మలు పేర్చుతూ పాటలు పాడి నృత్యాలు చేస్తూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.బతుకమ్మ చుట్టూ సాంప్రదాయ గేయాలు, క్రీడలు, ఆటలు నిర్వహించగా, కాలనీ వాతావరణం పండుగ సంబరాలతో కిక్కిరిసింది.ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల ఆరాధన రూపమైన బతుకమ్మ పండుగను సమిష్టిగా జరుపుకోవడం కాలనీలో సోదరభావాన్ని, సాంస్కృతిక ఏకత్వాన్ని మరింత బలపరుస్తుంది అని పేర్కొన్నారు.వేడుకల అనంతరం మహిళలందరికీ అభినందనలు తెలియజేస్తూ, సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి అభివృద్ధి కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పోన్నోజు వీర బ్రహ్మాచారి, రొయ్యల సత్యం, తంగడపల్లి శంకరాచారి, రాంపల్లి రాజప్రభు, గూడూర్ రవీందర్ రెడ్డి, కటకం శివప్రసాద్, బండి రాములు,అబ్బ బుచ్చిరెడ్డి, ఐలేని నరసింహారెడ్డి, ఎలసాని అయోధ్య కుమార్, ఓదెల రమేష్, అటికే రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కే.యూ భాలమిత్ర పోలీస్ స్టేషన్లో సద్దుల బతుకమ్మ వేడుకలు




**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

కాకతీయ యూనివర్సిటీ బాలమిత్ర పోలీస్ స్టేషన్లో సోమవారం సాయంత్రం స్టేషన్ ప్రాంగణంలో స్టాఫ్ ఆధ్వర్యంలో , మహిళా కానిస్టేబుల్లు,వారి కుటుంబ సభ్యులతో కలిసి సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళ కానిస్టేబుల్ లు. మహిళ కుటుంబ సభ్యులు బతుకమ్మ పాటలు పాడుతూ లయబద్ధంగా నృత్యాలు చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ సుంకరి రవికుమార్ మాట్లాడుతూ, పువ్వులనే పూజించే పండుగని అని, బతుకమ్మ ద్వారా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఖండంతరాలు దాటాయాని తెలిపారు. అదేవిధంగా పండుగ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని నగర ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బొజ్జం రవి, అశోక్, కళ్యాణ్ కుమార్, స్టేషన్ సిబ్బంది, కానిస్టేబుళ్లు ,వారి కుటుంబ మహిళా సభ్యులు,మహిళ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## గ్రూప్ 1 డి.ఎస్.పి ఉద్యోగం సాధించిన మౌనికను అభినందించిన ములుగు జిల్లా ఎస్పీ

**కష్టపడితే ఫలితం వస్తుందనడానికి నిదర్శనం అని కితాబు**

**తెలంగాణ పోలీస్ యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచేలా నడుచుకోవాలని ఆకాంక్ష**




**ములుగు (జై భీమ్ న్యూస్)**

ములుగు జిల్లా కేంద్రం లోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండలానికి చెందిన గ్రూప్ వన్ డిఎస్పి ఉద్యోగాన్ని సాధించిన మౌనిక , వారి తల్లిదండ్రులను జిల్లా పోలీసు అధికారుల సమక్షంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొదటగా కష్టపడి ఉద్యోగం సాధించిన మౌనిక ని అభినందించారు. అదేవిధంగా ఎల్లవేళలా తనకు వెన్నుదన్నుగా ఉండి తనను ప్రోత్సహించిన తన తల్లిదండ్రులను అభినందించారు. ఏ విధంగా అయితే ఉద్యోగం కోసం కష్టపడ్డారో ఉద్యోగంలో కూడా అదే విధంగా కష్టపడి విజయం సాధించాలని, తమ తల్లిదండ్రుల ఆశలు సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ పోలీస్ కుటుంబం లోకి తనను సాధరంగా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. కష్టపడి చదివితే ఎంతటి ఉద్యోగమైనా సాధించి తీరుతారని, ప్రపంచమంతటికి పరిచయమవుతారని, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెడతారని, దానికి ఉదాహరణ మౌనిక గ అని అన్నారు. ఉద్యోగం రాకముందు మనం ఒక లక్ష్యం పెట్టుకొని ఏ విధంగా అయితే ఉంటామో, ఏ విధంగా ఆలోచిస్తామో ఉద్యోగం వచ్చాక కూడా ఏ లక్ష్యం కోసం అయితే కష్టపడ్డామో ఆ లక్ష్యం సాధించేంతవరకు అదేవిధంగా కృషి చేయాలని అన్నారు. ఎల్లప్పుడూ ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. తెలంగాణ పోలీస్ దేశంలోనే ఉత్తమ పోలీసు వ్యవస్థగా పేరొందిందని, అందులో మీరు భాగమవుతున్నారని, పోలీస్ వ్యవస్థ కీర్తి ప్రతిష్టలు పెంపొందించేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ , డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్ ములుగు డి.ఎస్.పి రవీందర్ ఇనస్పెక్టర్ లు, ఆర్ ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన ఎన్నికల సంఘం కమిషనర్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. రెండు విడతలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు.బ్యాలెట్ బాక్స్, పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్, సరిపోయేంత మెటీరియల్ అన్నీ సరిగా చూసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడతలో జిల్లాలోని ఆరు మండలాల్లో 67 ఎంపీటీసీ స్థానాలకు, రెండో విడతలో మిగతా 6 మండలాల్లో 62 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ఎన్నికల విధులకు సంబంధించి రెండు దఫాలుగా ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ,డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా పరిషత్ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సవరణను వ్యతిరేకించిన కేరళ అసెంబ్లీ

తిరువనంతపురం, సెప్టెంబర్29(జై భీమ్ న్యూస్): ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ సోమవారం ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు. ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్' అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.

# ఆర్టీసీతో నాలుగేళ్ళ నా ప్రయాణం ముగిసింది

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**


సజ్జనర్ ఐ.పి.ఎస్ మాటాడుతూ ప్రియమైన టీ.జీ.ఎస్.ఆర్.టి.సీ అధికారులు, ఉద్యోగులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.! నేను తేది 03.09.2021 నాడు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆర్టీసీకి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించాను అని అన్నారు. మీ అందరి సహాయ సహకారాల వల్ల నాలుగేళ్లకు పైగా ఈ పోస్టింగ్‌లో కొనసాగాను అని అన్నారు. నేను బాధ్యతలు స్వీకరించేనాటికి సంస్థ చాలా కష్టకాలంలో ఉంది. ఆ సమయంలో ఆర్థిక లోటుతో సంస్థ మనుగడ ఉంటుందా? లేదా? అనే భయం అందరిలోనూ గూడుకట్టుకుని ఉంది. అలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి సంస్థను బయటికి తీసుకువచ్చేందుకు అందరి అభిప్రాయాలు, సూచనలను పరిగణలోకి తీసుకుని.. ఉన్నతాధికారులు, ఆర్థిక నిపుణులతో చర్చించాం. అనేక మేధోమథన సదస్సులు నిర్వహించి.. ప్రతి ఉద్యోగిని సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం చేశాం. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్లాం. 'కృషితో నాస్తి దుర్భిక్షం' అన్న నానుడిని అందరం కలిసి నిరూపించాం. ఈ నాలుగేళ్లు అనేక ఒడిదొడుకులతో మన ప్రయాణం సాగినప్పటికీ.. మీ అందరి సంపూర్ణ మద్దతుతో సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చగలిగాము. మీ సహకారంతో అనేక కీలక సంస్కరణలను అమలు చేశాం. పాత బస్సులను కొత్త బస్సులతో రిప్లేస్ చేయడం, ఏడాదికి రూ. 9000 కోట్లకు పైగా రాబడి సాధించడం, కార్పొరేట్‌కు దీటుగా తార్నాక ఆస్పత్రిని తీర్చిదిద్దడం, గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్‌ల నిర్వహణ, శిక్షణ కార్యక్రమాల ద్వారా మిమ్మల్ని సాధికారత చేయడం వంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టాం. మీ అందరి కృషి, పట్టుదలతో పాటు నిబద్ధత, అంకితభావంతో పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని నేను గర్వంగా చెబుతున్నాను.గత నాలుగేళ్ల కాలంలో ప్రయాణికులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటూనే.. ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగింది. నేను మొదట మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల 1వ తేదిన జీతాలు ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న, 2017 కు సంబంధించిన 21 శాతం ఫిట్‌మెంట్‌ను ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రకటించి.. ఇచ్చాం. పెండింగ్ లో ఉన్న డీఏలన్నింటినీ దశల వారీగా చెల్లించాం. ముఖ్యంగా ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుందని భావించి.. నాలుగేళ్లలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ను మూడు సార్లు నిర్వహించాం. 44 వేల ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్స్‌ను రూపొందించాం. ఉద్యోగుల జీవిత భాగస్వాములకు వైద్య పరీక్షలు చేయించాం. ఈ ఛాలెంజ్‌లలో వైద్య పరీక్షలు చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలున్న సుమారు 1000 మంది ఉద్యోగుల, వారి జీవిత భాగస్వాముల ప్రాణాలను కాపాడుకున్నాం. తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిని కార్పొరేట్ హాస్పిటల్స్ కు ధీటుగా రూపొందించుకుని.. ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రకటించిన 48 గంటల్లో మనం అమలు చేశాం. ప్రతి రోజు సగటున 35 లక్షల మంది మహిళలు ఈ స్కీమ్ ను వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల సహకారంతో ఆర్టీసీ తిరిగి తన కాళ్లపై తాను నిలబడేలా కృషి చేశాం. సంస్థ ప్రకటించిన ప్రతి ఛాలెంజ్ ను విజయవంతం చేశాం. ఈ మహాయజ్ఞంలో నాతో కలిసి పని చేసిన ప్రతి అధికారికి, ఉద్యోగికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిజేస్తున్నాను.గతంలోనూ మీరే సంస్థలో విధులు నిర్వర్తించారు. అప్పుడు ఇప్పుడూ సంస్థలో ఎంత తేడా వచ్చిందో మీకు తెలియనిది కాదు. ఒక మహాకవి చెప్పినట్లుగా 'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎదురుచూసి మోసపోకుమా' అన్నది నిజం. సంస్థలోని ప్రతి ఉద్యోగి కూడా ఈ సంస్థ నాది అనే భావనతో శక్తివంచన లేకుండా అంకితభావంతో ప్రతి క్షణాన్ని ఒక సవాల్ గా తీసుకుని ముందుకెళ్లాలి. ప్రయాణికులకు మరింతగా మెరుగైన, నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలు పొందినట్లైతే, సంస్థ రాబోయే కాలంలో ఎంతో వృద్ధి చెందుతుందనే నమ్మకం నాకుంది. 'ప్రయాణికులే మన సంస్థకు దేవుళ్లు' అనే విషయం ఎప్పుడు మన హృదయాల్లో నాటుకుపోవాలి. ప్రయాణికుల పట్ల చాలా గౌరవంతో మెలగాలి. చివరగా.ఆర్టీసీకి పరిమిత కాలంలో అపరిమిత పేరు ప్రతిష్ఠలు దక్కడంలో మనమంతా చేయి చేయి కలిపి పనిచేశాం. భవిష్యత్‌లోనూ మీరంతా ఇలానే పనిచేస్తూ దేశంలోనే అత్యున్నత రవాణా సంస్థగా.. మన టీజీఎస్ఆర్టీసీని నిలబెడతారని ఆశిస్తున్నాను. ఆర్టీసీతో నాలుగేళ్ల ఈ పయనం నాకెంతో సంతృప్తిని ఇచ్చింది. భవిష్యత్‌లో నేను ఎక్కడ ఉన్నా ప్రజా రవాణా వ్యవస్థవ్యవస్థకు, ఈ గొప్ప సంస్థకు నా మద్దతు కొనసాగుతుంది. ప్రజలకు రవాణా సేవలందించే ఈ గొప్ప సంస్థలో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నాకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపారు.



# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని






**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి,జడ్పిటిసి, మూడు దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,విఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపిటిసి,జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం, డబ్బు లేదా బహుమతుల తదితర కార్యక్రమాలు ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన సిబ్బంది, భద్రతా బలగాల సమన్వయం మరియు ఐటీ ఆధారిత పర్యవేక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనికీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లైయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎంపిడిఓలకు, తహసీల్దార్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన విడుదలైనందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అక్టోబర్ 23వ తేదీన నిర్వహించు మొదటి విడత ఎన్నికలలో 5 జెడ్.పి.టి.సి., 64 ఎం.పి.టి.సి. స్థానాలకు, అక్టోబర్ 27వ తేదీన నిర్వహించు రెండవ విడత ఎన్నికలలో 6 జెడ్.పి.టి.సి., 66 ఎం.పి.టి.సి. స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యులకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 5 మండలాలలో 157 సర్పంచ్, 1350 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 6 మండలాలలో 160 సర్పంచ్, 1404 వార్డు సభ్యులకు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామపంచాయతీలలో 2 వేల 754 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, మరొకసారి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు సరిపడా అందుబాటులో ఉన్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. అంకిత్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిపిఓ కల్పన, శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ సహాయ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వాసుమతి, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన భారతీయులు నిన్నటి మ్యాచ్‌ను వీక్షించరు : సంజయ్‌రౌత్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్29(జై భీమ్ న్యూస్):**

భారత్-పాకిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో దేశ ప్రధాని, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు ప్రముఖులు భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు. కానీ కొందరు మాత్రం ఈ విజయంపై స్పందించలేదు. దాంతో భారత జట్టును అభినందించని వారిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వారంతా పాకిస్థాన్ సపోర్టర్‌లు అని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ పేరును ప్రస్తావించకుండానే విమర్శలు గుప్పించారు. నిజమైన జాతీయవాదులు అసలు నిన్నటి మ్యాచ్‌ను చూడనే చూడరని ఆయన వ్యాఖ్యానించారు. మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా భారత క్రికెట్ జట్టు ట్రోఫీని స్వీకరించకపోవడం అనేది ఒక పెద్ద డ్రామా అని విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు 10 రోజుల క్రితం మోసిన్ నఖ్వీతో కరచాలనం చేసిన ఘటనకు సంబంధించిన వీడియోను తాను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశానని చెప్పారు. అప్పుడు షేక్ హ్యాండ్ ఇచ్చి, ఇప్పుడు ట్రోఫీని నిరాకరించడం డ్రామా కాకపోతే మరేందని ప్రశ్నించారు. అసలు పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుని భారత్.. మనదేశపు సైన్యాన్ని, పహల్గామ్ మృతులను, మృతుల కుటుంబాలను అవమానించిందని రౌత్ వ్యాఖ్యానించారు. మ్యాచ్ ఆడటం ఎందుకు, ట్రోఫీని నిరాకరించడం ఎందుకు..? అని ఆయన ప్రశ్నించారు.

# రంగారెడ్డి..పాలమూరు ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా.?

**కేటీఆర్‌కు మంత్రి జూపల్లి సవాల్**

**హైదరాబాద్, సెప్టెంబర్29(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డిపై కేటీఆర్ చెప్పినవన్నీ అబద్ధాలే అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ అయినా హరీష్ రావు అయిన చర్చకు రావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తా అని అన్నారు. లేదంటే మీరు రాజీనామా చేస్తారా.. అని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందో రాదో అన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఏం మాట్లాడానో పూర్తి వీడియో చూస్తే తెలుస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ చర్చకు వస్తే.. పూర్తి వీడియో చూపిస్తా అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు రూ.8 లక్షల కోట్లు బాకీ ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పులి పంజా విసిరితే బీఆర్ఎస్ గద్దె దిగిందని మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు.

## విజయ్ పార్టీ నాయకులపై కేసు నమోదు

**చెన్నై, సెప్టెంబర్29(జై భీమ్ న్యూస్):**

తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ నాయకులు నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ పార్టీ అధినేత విజయ్ ప్రచారసభలో శనివారం తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనను రాజకీయం చేయబోమని, దీనిపై విచారణకు నియమించిన ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా తగిన చర్యలుంటాయని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తెలిపారు. తొక్కిసలాట నెలకొన్న ప్రాంతంలో చెల్లాచెదురుగా పడిన చెప్పులు, చిరిగిన బ్యానర్లు, నలిగిన పార్టీ కండువాలు ఈ ఘటనకు మూగసాక్ష్యాలుగా నిలిచాయి. ఈ తొక్కిసలాటలో మృతుల సంఖ్య సోమవారానికి 41కి చేరింది. 80 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. మృతి చెందిన వారిలో ఒక్క కరూర్ జిల్లాకు చెందినవారే 32 మంది ఉన్నారు. జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఆదివారం ఘటనాస్థలిని పరిశీలించి, దుర్ఘటనకు సంబంధించి ఆరా తీశారు. సోమవారం క్షతగాత్రులను విచారిస్తున్నారు. మృతులకు నివాళిగా నిన్న (ఆదివారం) కరూర్ జిల్లాలో 15వేల దుకాణాలకు పైగా వ్యాపారులు మూసివేశారు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్, పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మతియళగన్, నిర్మల్‌కుమార్ సహా నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఒక దశలో విజయ్‌ను అరెస్టు చేయవచ్చనే ఊహాగానాలు కూడా వినిపించాయి.

## ఆస్తులను అమ్మేందుకు అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టును ఆశ్రయించిన సహారా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్29(జై భీమ్ న్యూస్):**

సహారా గ్రూప్ కంపెనీల కంపెనీ పాలసీ మేకర్స్ ఈ గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు అనుమతి కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మహారాష్ట్రలోని అంబీ వ్యాలీ, లక్నోలోని షహారా సిటీతో సహా వివిధ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించడానికి అనుమతి కోరుతూ సహారా ఇండియా కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై అక్టోబర్ 14న విచారణ జరిగే అవకాశం ఉన్నది. న్యాయవాది గౌతమ్ అవస్థి దాఖలు ఈ పిటిషన్ దాఖలు చేశారు. సెప్టెంబర్ 6 నాటి టర్మ్ షీట్‌లో పేర్కొన్న నిబంధనలు, షరతులపై గ్రూప్ ఆస్తులను అదానీ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విక్రయించేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది సహారా గ్రూప్. పెండింగ్‌లో ఉన్న సహారా గ్రూప్ కేసుల్లో దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తులో కోర్టు ఎప్పటికప్పుడు జారీ చేసిన వివిధ ఆదేశాలకు అనుగుణంగా.. అనుమతి పొందిన తర్వాత ఎస్ఐసీసీఎల్, సహారా గ్రూప్ కొన్ని చరాస్తులు, స్థిరాస్తుల అమ్మకాలను చాలా కష్టంతో చేయగలిగాయని తెలిపింది. ఈ నిధులను సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేశారు. మొత్తం రూ.24,030 కోట్ల ప్రిన్సిపల్ మొత్తంలో సహారా గ్రూప్ తన చరాస్తులు, స్థిర ఆస్తుల అమ్మకం, లిక్విడేషన్ ద్వారా సుమారు రూ.16వేల కోట్లు సేకరించి, సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసింది అని తెలిపింది. ఎస్టేట్ బ్రోకరేజ్ కంపెనీల సేవలను ఉపయోగించినప్పటికీ సహారా గ్రూప్ ఆస్తులను లిక్విడేట్ చేయడం, విక్రయించడంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అసమర్థతను ఎత్తి చూపుతూ.. సెబీ-సహారా రీఫండ్ ఖాతాలో జమ చేసిన మొత్తాన్ని చాలా కష్టంతో, దరఖాస్తుదారు, సహారా గ్రూప్ ప్రయత్నాల ద్వారా జమ చేశామని ఎస్ఐసీసీఎల్ తెలిపింది. నవంబర్ 2023లో సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణం తర్వాత.. గ్రూప్ తన ఏకైక నిర్ణయాధికారిని కోల్పోయిందని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. ఆయన తన జీవితకాలంలో గ్రూప్ తరఫున అన్ని నిర్ణయాలు తీసుకున్నారని.. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు సహారా గ్రూప్ రోజువారీ వ్యాపార కార్యకలాపాలు, నిర్వహణలో పాల్గొనలేదని.. అయితే పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడాలనే కుటుంబ సభ్యుల కోరికను దృష్టిలో ఉంచుకుని సహారా గ్రూప్ ఆస్తులను సాధ్యమైనంత ఎక్కువ ధరకు విక్రయించాలని.. ఈ కోర్టు జారీ చేసిన ఆదేశాలను పాటించాలని, సహారా గ్రూప్ బాధ్యతలను తీర్చాలని, ప్రస్తుత ధిక్కార చర్యలను ముగించాలని నిర్ణయించినట్లుగా పిటిషన్‌లో పేర్కొంది. వాటాదారుల ప్రయోజనాల కోసం, ముఖ్యంగా సహారా గ్రూప్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఐసీసీఎల్ తెలిపింది.ఎస్ఐసీసీఎల్ ప్రకారం.. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, ఆచరణీయమైన ఆఫర్లు లేకపోవడం, అనేక పెండింగ్ వ్యాజ్యాల కారణంగా ఈ ప్రయత్నాలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వలేదని.. ఇది సమష్టిగా కొనుగోలుదారుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, ఆస్తుల మార్కెట్ సామర్థ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేసిందని తెలిపింది. దివంగత సుబ్రతా రాయ్ కుటుంబ సభ్యులు, సహారా గ్రూప్, ఇతర సీనియర్ అధికారులపై బహుళ దర్యాప్తు సంస్థలు విచారణలు ప్రారంభించడం ద్వారా ప్రయత్నాలు మరింత క్లిష్టంగా మారాయని ఎస్ఐసీసీఎల్ పేర్కొంది. తాము పేర్కొన్నవన్నీ సమాంతర, సమన్వయం లేని చర్యలు పెట్టుబడిదారులు, డిపాజిటర్ల మనసులో గందరగోళం, విరుద్ధమైన కథనాలు, అవసరమైన అనుమానాలను సృష్టించడమే కాకుండా సహారా గ్రూప్ తన ఆస్తులను డబ్బు ఆర్జించడానికి, కోర్టు ఆదేశాలను పాటించడానికి చేస్తున్న ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకుంటున్నాయని పిటిషన్‌లో వెల్లడించింది.

# పార్టీ ఏర్పాటుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు




**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత లండన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు**

**లండన్,సెప్టెంబర్29(జై భీమ్ న్యూస్):**

పార్టీ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. లండన్‌లోని తెలంగాణ ప్రవాసులతో కవిత ముఖాముఖి మాట్లాడారు. 20 ఏళ్లు భారత రాష్ట్ర సమితి కోసం కష్టపడ్డాను. కొందరిలో స్వార్థం పురుడుపోసుకుంది. వారివల్ల కోట్లాది మంది బాధపడొద్దన్నదే నా తపన. పార్టీలో చీలికలు రావొద్దని ఎంత ఇబ్బందైనా తట్టుకొని నిలబడ్డాను. పార్టీలో చాలా అవమానాలు ఎదురయ్యాయి. నా ఓటమి మొదలు అసెంబ్లీ ఎన్నికల్లో భారాస ఓటమి వరకు ఎన్నో కుట్రలు జరిగాయి. తప్పనిసరి పరిస్థితుల్లోనే ఇప్పుడు మాట్లాడాల్సి వచ్చిందని అన్నారు. తెలంగాణ జాగృతిని దేశానికి రోల్ మోడల్‌గా నిలపాలన్నదే సంకల్పమని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం జాగృతి పనిచేస్తుందన్నారు. అవసరం, సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతాం. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడంపై స్పష్టమైన ఆలోచన ఉంది. తప్పనిసరిగా నాకు అవకాశం వస్తుంది. ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల సమయం ఉంది. అప్పటి వరకు ఎలాంటి మార్పులు వస్తాయో చూడాలి. నా వెనక ఏ జాతీయ పార్టీ లేదు.. జాతీయ పార్టీల్లో చేరే ఉద్దేశం కూడా లేదు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడవ. అభివృద్ధి పథంలో సాగుతున్న తెలంగాణను భ్రష్టు పట్టిస్తోంది. భాజపా డీఎన్ఏ నాకు సరిపడదన్నారు. విషయం ప్రజల్లోకి వచ్చిన తర్వాత వాటిపై స్పందించకపోతే తప్పవుతుంది. అందుకే మాట్లాడాల్సి వచ్చింది. పార్టీ నన్ను వద్దనుకుంది కాబట్టే.. పార్టీ ఇచ్చిన పదవిని వద్దనుకున్నాను. నిర్ణీత నమూనాలో రాజీనామా చేశాను. ఛైర్మన్ ఎందుకు ఆమోదించడం లేదో తెలియదు. నేను ఈ పరిస్థితికి రావడానికి అవతలి వాళ్లే కారణం. కష్టమవుతుందని తెలిసినా.. కేసీఆర్ బిడ్డగా ధైర్యంగా పంథాను ఎంచుకుంటాను. జైలు జీవితం నాలో అనేక మార్పులు తీసుకొచ్చింది. సమూలంగా మార్చేసింది. నిజమైన మార్పు కోసం తెలంగాణ ఉద్యమకారులు ఒక్కటై పని చేయాలని కవిత అన్నారు. ఇదిలావుంటే తెలంగాణ పూల సింగిడి బతుకమ్మ పండుగ ఎల్లలు దాటింది. తెలంగాణలోనే కాకుండా పలు దేశాల్లోనూ బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు తెలుగువారు. వివిధ పనిల నిమిత్తం విదేశాల్లో ఉంటున్నప్పటికీ మూలాలు మర్చిపోకుండా తెలంగాణ సంస్కృతి, వైభవాన్ని చాటుతూ కెనడా, అమెరికా, ఖతర్, యూఏఈ, యూకే వంటి దేశాల్లోని తెలుగు ప్రజలు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది లండన్‌లో కన్నుల పండుగగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. లూటన్ సిటీలో ఉంటున్న తెలుగు ప్రజలు లూటన్ తెలుగు అసోసియేషన్ (ఎల్‌టీఏ) ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పడుతూ, పూలను పూజిస్తూ, గౌరమ్మను ఆరాధించారు ఆడబిడ్డలు. ఈ సందర్భంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. బతుకమ్మలను పేర్చినవారందరికీ అసోసియేషన్ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. ఎంతో ఆనందభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.

## గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తికి అద్దం పట్టిన మేళా

**మహిళా శక్తి బజార్‌ను సందర్శించిన గవర్నర్**
**రాజ్‌భవన్‌లో ఘనంగా బతుమ్మ వేడుకలు**

**హైదరాబాద్,సెప్టెంబర్29(జై భీమ్ న్యూస్):**



శిల్పారామం పక్కన ఉన్న 'ఇందిరా మహిళా శక్తి బజార్'లో కొనసాగుతున్న సరస్ మేళాను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. 'మహిళా స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టాళ్లు బాగున్నాయి. గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తి, మార్కెటింగ్ ఇన్నోవేషన్‌కు ఈ మేళా అద్దం పడుతోంది. 20కిపైగా రాష్ట్రాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన 150కిపైగా స్టాళ్లు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. తెలంగాణలోని నకాశీ చిత్రకళ నుంచి ఒడిశా పట్టచిత్రాల వరకు అన్నీ ఇక్కడ లభిస్తున్నాయి. మేళాను చక్కగా నిర్వహిస్తున్నారు.'ఇందిరా మహిళా శక్తి' నినాదం ద్వారా 65 లక్షల మంది మహిళలు సంఘటితమవుతున్నారు. తెలంగాణలో మహిళా సాధికారత అనేది ఉద్యమంలా ముందుకు సాగడం సంతోషంగా ఉంది. నేను గతంలో పోచంపల్లిని సందర్శించాను. అక్కడ లభించేవి కేవలం చీరలు, దుస్తులే కావు.. తెలంగాణ చరిత్ర సంస్కృతి' అని గవర్నర్ పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేసిన నిర్వాహకులను గవర్నర్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతకుముందు మంత్రి సీతక్క గవర్నర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. మహిళా కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ పాల్గొన్నారు. ఇదిలావుంటే రాజ్‌భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. గవర్న జిష్టుదేవ్ వర్మ,ఆయన సతీమణి సుధావర్మలు హాజరై బతుకమ్మలను తిలకించారు. వారిని అభినందించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

**తొలిరోజు ఎనిమిది మందిపై విచారణ**

**హైదరాబాద్,సెప్టెంబర్29(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు మొదటి రోజు విచారణ ముగిసింది. సోమవారం ఉదయం 11 గంటల నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేల తరుఫు న్యాయవాదులు పిటిషన్ దారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. విచారణకు పిటిషనర్లు కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వారి తరఫు న్యాయవాదులు హాజరయ్యారు. అలాగే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వారి తరుఫు న్యాయవాదులు విచారణలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రోజులు గడుస్తున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదంటూ.. సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక ఆదేశాల జారీ చేసింది. ఈ నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. అయితే దానం నాగేందర్, కడియం శ్రీహరి మినహా మిగిలిన 8 మంది తాము పార్టీ మారలేదంటూ అఫిడవిట్ల పూర్వకంగా వివరణ ఇచ్చారు. ఫిర్యాదుదారులూ వారికి వ్యతిరేకంగా ఆధారాలు సమర్పించారు. ఈ మేరకు నాలుగు రోజులు ఎమ్మెల్యేల విచారణ కొనసాగనుంది. దీనిలో భాగంగా మొదటి రోజు విచారణ ముగిసింది. కాగా, విచారణ అనంతరం స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా..? లేదా సుప్రీంకోర్టును మరికొంత సమయం కోరుతారా..? అనేది రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.


## సాగునీటి సంఘాలతో చెరువుల నిర్వహణ

**స్థానిక ఎన్నికల అనంతరం నిర్ణయం**
**ఆల్మట్టిపై కెటిఆర్ ఆసంబద్ధ విమర్శలు**
**మీడియాతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్,సెప్టెంబర్29(జై భీమ్ న్యూస్):**

సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలు నిర్వహించాలని సీఎం నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. స్థానిక ఎన్నికల అనంతరం దీనిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. మొదట చెరువులతో ప్రారంభించి పెద్ద ప్రాజెక్టుల వరకు విస్తరిస్తామన్నారు. ప్రతి సంఘానికి నీటిపారుదలశాఖ నుంచి ఒక అధికారి కన్వీనర్‌గా ఉంటారని చెప్పారు. రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్, సభ్యులతో చర్చించిన తర్వాత సంఘాలు ఏర్పాటు చేస్తాం. నీటి వినియోగదారుల సంఘాలు ఏర్పాటు చేయాలని గతంలో కోదండరెడ్డి కోరారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచాలన్న కర్ణాటక నిర్ణయానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టులో వాదిస్తాం. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులపై రాజీపడే ప్రసక్తే లేదు. ప్రాజెక్టులపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆల్మట్టి ప్రాజెక్టుపై చేసిన కామెంట్స్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ ప్రాజెక్టులపై పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ది కోసం అడ్డగోలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆల్మట్టి ఎత్తు పెంచొద్దని సుప్రీంకోర్టు స్టే ఉందని ఆయన గుర్తుచేశారు. ఆల్మట్టి ఎత్తు పెంపుకు తాము వ్యతిరేకమని తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో ఎత్తు పెంచకుండా అడ్డుకుంటామని ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు. కోర్టులో వాదనల కోసం సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించామని తెలిపారు. కృష్ణా, గోదావరి నీటి వాటాలో కాంగ్రెస్ హయంలోనే తెలంగాణకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయమే జరిగిందని ఆరోపించారు. కేటీఆర్ తన మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఉత్తమ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుమ్మిడిహట్టి ఆనకట్ట కోసం సవరణలతో డీపీఆర్ సిద్ధం చేస్తాం. కేబినెట్ ఆమోదం తర్వాత ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు చేపడతాం. చిన్న కాళేశ్వరం, కల్వకుర్తిపై కేబినెట్ పరిశీలనకు చర్యలు తీసుకుంటాం అని ఉత్తమ్ తెలిపారు. ఆల్మట్టి ఎత్తు పెంచొద్దనే అంశంపై సుప్రీం కోర్టులో స్టే ఉంది. ఈ ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మేం వ్యతిరేకం. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేస్తాం. వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌ను నియమించాం. కృష్ణా, గోదావరి జలాల్లో కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రానికి న్యాయం జరుగుతుంది. గత పదేళ్లలో నదీజలాల విషయంలో రాష్ట్రానికి అన్యాయమే జరిగిందన్నారు. ఇదిలావుంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రేపు(మంగళవారం) ఢిల్లీకి వెళ్లనున్నారు. ఉదయం 6:45 గంటలకు శంషాబాద్ నుంచి ఢిల్లీకి పయనం అవుతారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని ఉత్తమ్ కలువనున్నారు. ఈసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల పంట ప్రొక్యూర్ చేయాలని కేంద్రాన్ని కోరనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం 52 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొక్యూర్మెంట్ మాత్రమే కేంద్రం అనుమతి ఇచ్చిందని చెప్పారు. మిగిలిన ధాన్యం ప్రొక్యూర్మెంట్‌కు కూడా అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని గోదాముల్లో, రైస్ మిల్లులో ధాన్యం నిండిపోయి ఉందన్నారు. ధాన్యం తలింపుకు 300 ట్రైన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తానని మంత్రి ఉత్తమ్ వివరించారు. మంగళవారం దిల్లీ వెళ్లి ప్రహ్లాద్ జోషిని కలుస్తా. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని కోరతాం. రాష్ట్రంలోని గోదాముల్లో, రైసు మిల్లుల్లో ధాన్యం నిండిపోయాయి. వాటిని తరలించేందుకు 300 రైళ్లు ఇవ్వాలని కోరతామని ఉత్తమ్ వెల్లడించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా



# కుర్రకారులో ఆసక్తిని రేపుతున్న 'కనకవతి'

రుక్మిణి వసంత్ .. కన్నడలో చేసిన ఒక చిన్న సినిమా ఆమెను యూత్ కి కనెక్ట్ చేసింది. తెరపై సహజంగా .. సింపుల్ గా కనిపిస్తూనే మార్కులు కొట్టేసింది. చక్కని కనుముక్కు తీరు .. అందమైన నవ్వు ఆమెకి పెద్ద సంఖ్యలో అభిమానులను తెచ్చిపెట్టాయి. అలాంటి రుక్మిణి వసంత్ తాజాగా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి 'కాంతార: చాప్టర్ 1' సిద్ధమవుతోంది. 125 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా, అక్టోబర్ 2వ తేదీన భారీస్థాయిలో విడుదల కానుంది. ప్రస్తుతం ఇప్పుడు నడుస్తున్న ట్రెండులో కథానాయికలకు విలక్షణమైన పాత్రలు దక్కడమనేది అరుదైన విషయంగా మారిపోయింది. అలాంటి పరిస్థితులలో రుక్మిణి వసంత్ కి 'కనకవతి' పాత్రను పోషించే ఛాన్స్ తగిలింది. కనకవతి ఒక యువరాణి. అడవిని ఆనుకుని ఉన్న ఒక గిరిజన యువకుడిని .. అతనికి మద్దతునిచ్చే వారిని అణచివేసే పనిలో రాజు ఉంటాడు. ఆ యువకుడిపై ఆమె మనసు పారేసుకోవడంతో కథ మరో మలుపు తిరుగుతుంది. ఈ సినిమాలో 'కనకవతి' లుక్ తో రుక్మిణి వసంత్ యూత్ నుంచి మంచి మార్కులు కొట్టేసింది. ఈ సినిమాకి ఆమె ప్రేమకథనే ప్రధామైన ఆకర్షణగా నిలవనుంది. ఈ సినిమాపై ఆమె చాలానే ఆశలు పెట్టుకుంది. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను రిలీజ్ చేస్తూ ఉండటంతో, తన కెరియర్ కి ఈ సినిమా చాలా హెల్ప్ అవుతుందని ఆమె భావిస్తోంది. రుక్మిణి వసంత్ నమ్మకాన్ని ఈ సినిమా ఎంతవరకూ నిలబడుతుందనేది చూడాలి.



## అక్కడివాళ్లు గుర్తు పట్టేలోగా బయట పడిపోతూ ఉంటాను

సాధారణంగా ఏ హీరోయిన్ అయినా, తమ మొదటి సినిమా తప్పకుండా పెద్ద హిట్ కావాలని కోరుకుంటారు. ఎందుకంటే ఒక హిట్ కి కెరియర్ ను చాలాదూరం నడిపించే శక్తి ఉంటుంది. అయితే అలాంటి ఒక అదృష్టం చాలా తక్కువ మందికి మాత్రమే దక్కుతూ ఉంటుంది. ఆ తక్కువ మందిలో ఒకరుగా శ్రీనిధి శెట్టి కనిపిస్తారు. ఆమె ఫస్టు మూవీ 'కేజీఎఫ్' పాన్ ఇండియా స్థాయిలో విజయాన్ని అందుకోవడమే అందుకు నిదర్శనం. తాజాగా 'సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ, " మా పేరెంట్స్ కి మేము ముగ్గురం ఆడపిల్లలమే. నేను పదోతరగతిలో ఉండగా అమ్మ చనిపోయింది. అప్పటి నుంచి నాన్న ఎన్నో కష్టాలను భరిస్తూ మమ్మలను పెంచారు. ఊహ తెలిసిన దగ్గర నుంచి నాకు సినిమాలంటే ఇష్టం. అదే నన్ను ఈ ఫీల్డ్ కి వచ్చేలా చేసింది. 'కేజీఎఫ్' తరువాత నేను ఎక్కడికి వెళ్లినా ఎంతో గొప్పగా రిసీవ్ చేసుకున్నారు" అని అన్నారు. 'కేజీఎఫ్' తరువాత ఎన్నో అవకాశాలు వచ్చాయి. అయినా నాకు నచ్చినవి మాత్రమే ఎంచుకుంటూ వెళుతున్నాను. నాకు ఎంత క్రేజ్ వచ్చినా సింపుల్ గా ఉండటమే ఇష్టం. అవసరమైతే క్యాబ్ లో వెళతాను. సూపర్ మార్కెట్ కి .. షాపింగ్ మాల్స్ కి నేను వెళుతూ ఉంటాను. రోడ్డుపక్కన పానీపూరీ కూడా తినేసి వస్తుంటాను. కాకపోతే అక్కడివాళ్లు గుర్తుపట్టేలోగా బయటపడిపోతూ ఉంటాను" అని చెప్పారు. సిద్ధూ జొన్నలగడ్డ జోడీగా ఆమె నటించిన 'తెలుసు కదా' సినిమా, అక్టోబర్ 17వ తేదీన థియేటర్లకు రానున్న విషయం తెలిసిందే.




## పైరసీకి, బెట్టింగ్ యాప్‌లకు లింక్..

### నిర్మాత దిల్ రాజు కీలక ప్రకటన

హైదరాబాద్‌లో పైరసీకి వ్యతిరేకంగా పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో దిల్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పైరసీ కార్యకలాపాలపై జరిపిన ప్రాథమిక విచారణలో ఆసక్తికరమైన విషయాలు తెలిశాయి. పైరసీ వెనుక బెట్టింగ్ యాప్‌ల పాత్ర ఉన్నట్లు గుర్తించాం. అందుకే, మా పరిశ్రమ నుంచి ఇకపై ఎవరూ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయకూడదని నిర్ణయించుకున్నాం" అని తెలిపారు. ఈ నిర్ణయం పరిశ్రమతో పాటు ప్రభుత్వానికి కూడా మేలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పైరసీ వల్ల ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని దిల్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. "సినిమా పరిశ్రమ ద్వారా ప్రభుత్వానికి 18 శాతం జీఎస్టీ వస్తుంది. కానీ పైరసీ వల్ల ఆ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. పైరసీ పెరిగేకొద్దీ నేరాలు కూడా పెరుగుతున్నాయి" అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌ను ఒక గొప్ప సినిమా హబ్‌గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని, అయితే ఆ లక్ష్యానికి పైరసీ అనేది పెద్ద అడ్డంకిగా మారిందని దిల్ రాజు పేర్కొన్నారు. పైరసీని అరికట్టడంలో హైదరాబాద్ పోలీసులు చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోరాటంలో పోలీసులకు సినీ పరిశ్రమ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

